విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం 08 నవంబర్ 2024 8 పేజీలు

ఇంకో దారి లేదు..

- మార్కాపురం పట్టణంలో ఆక్రమణల తొలగింపు
- తీవ్రంగా పెరిగిన ట్రాఫిక్ సమస్య
- ఇప్పటికే నోటీసులిచ్చామని చెపుతున్న అధికారులు

రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అంతంకంతకు పెరుగుతుండటంతో అధికార యంత్రాంగం ఆక్రమణల తొలగింపుపై దృష్టిసారించింది. మార్కాపురం నియోజకవర్గ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో మున్సిపల్, పోలీస్ అధికారులు గురువారం తెల్లవారు జాము నుంచి పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను బుల్డోజర్ల సహాయంతో కూల్చి వేశారు. ఆక్రమణలను తొలగించాలని కోరుతూ మున్సిపల్ అధికారులు గత 15 రోజుల క్రితం సంబంధిత వ్యక్తులకు నోటీసులను జారీ చేశామని చెపుతున్నారు. అయితే వారు అందరు స్పందించకపోవడంతో పోలీసుల సహాయంతో మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున ఆక్రమణల తొలగించామని తెలిపారు.

– విశాలాంధ్ర, మార్కాపురం

2లో

కాన్సర్‌పై అవగాహన పెరగాలి

విశాలాంధ్ర-ఒంగోలు : క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెరగాలని, ఎవరూ ఈ వ్యాధి బారిన పడకూడదని కలెక్టర్ తమీమ్ అన్సారీయా సూచించారు. ప్రపంచ కాన్సర్ అవగాహన దినోత్సవం ఒంగోలులో కలెక్టర్ తమీమ్ అన్సారీయా చేతుల మీదగా అవగాహన దినోత్సవ ర్యాలీని ప్రకాశము భవనం నుండి ప్రారంభించారు. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉదేశ్యం ప్రజలలో కాన్సర్‌పై అవగాహన కల్పించటమే అన్నారు. ఎవరు కాన్సర్ బారిన పడకుండా ముందుగా ఇంటివద్దనే స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి కాన్సర్ నుండి రక్షణ పొందవలసినదిగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నోటి కాన్సర్, రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖద్వారా కాన్సర్ రాకుండా 18 సంవత్సరములు దాటినా స్త్రీ పురుషులు అందరు కూడా కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పకుండ చేసుకొనవలసినదిగా జిల్లా కలెక్టర్ ప్రజలకు తెలియజేసినారు. కాన్సర్ పరీక్షలను చేసుకున్నందువలన కాన్సర్ వ్యాధిని ప్రాధమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం ద్వారా కాన్సర్‌ను నివారించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

రైస్ మిల్లులో ఆర్డీఓ తనిఖీ

4లో

సంతనూతలపాడులో 80 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

తాళ్లూరులో 400 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

- వార్త 2 లో

నిరుపేద మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలి

బాపట్ల కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : నిరుపేద మహిళల ఆర్థికాభివృద్ధి కోసం క్షేత్ర స్థాయిలో డిఆర్డిఏ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. డిఆర్‌డిఏలో అమలయ్యే పథకాలపై ఆశాఖ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలను లక్షాధికారులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. డ్వాక్రా సంఘాలలోని మహిళల అభ్యున్నతపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. జిల్లాలో మూడు లక్షల నలభై వేల 725 మంది మహిళలు పొదుపు చేసుకుంటూ 33,374 డ్వాక్రా సంఘాలలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. ఒక వెయ్యి 31 గ్రామ సంఘాలు నడుస్తున్నాయన్నారు. పొదుపు మహిళలంతా దాచుకున్న సొమ్ము బ్యాంకులలో రూ.438 కోట్లు ఉన్నాయన్నారు. 50 శాతం మేరకు నగదును సంఘాలకు విడుదల చేయాలని సూచించారు.

'కూటమి'లో కుంపటి

- మున్నాళ్ల ముచ్చటిగానే స్నేహం
- టీడీపీ జనసేన నేతలు వేరువేరుగా కార్యక్రమాలు
- టీడీపీ ధర్మం పాటించటం లేదని జనసేన ఆరోపణ
- సూర్యలంక తీరంలో జనసేన ఫ్లెక్సీ తొలగించి, టీడీపీ ఫ్లెక్సీ ఏర్పాటు
- సామాజిక మాధ్యమాల్లో విమర్శలు..ప్రతివిమర్శలు

విశాలాంధ్ర బ్యూరో – బాపట్ల : బాపట్ల జిల్లా కేంద్రమైన బాపట్ల నియోజకవర్గంలోని కూటమిలో కుంపటి మొదలైంది. టీడీపీ జనసేన బీజేపీ పార్టీలకు ఎవరికి వారు కార్యక్రమాలు చేసుకుంటూ వెళుతున్నారు. టీడీపీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ఎన్నిసార్లు చెప్పిన క్షేత్రస్థాయిలో కూటమిలోని పార్టీ నాయకులు బేధాభిప్రాయాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. ఇనాళ్లు అంతర్గతంగా ఉన్న విబేధాలు ఇటీవల కాలంలో బహిర్గతమైయ్యాయి.

– బాపట్ల కూటమి ఎమ్మెల్యేగా టీడీపీ తరుపున పోటీ చేసిన వేగేశన నరేంద్రవర్మరాజు గెలుపొందారు. ఎన్నికల సమయంలో వేగేశన గెలుపు కోసం పార్టీలకు అతీతంగా అందరూ అభిమానించే బీజేపీ నేత మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణల ఆధ్వర్యంలో వేగేశనకు పూర్తిగా మద్దతుగా నిలిచి గెలుపుకోసం పనిచేశారు. దీంతో రెండు దశాబ్దాలుగా బాపట్ల నియోజకవర్గంలో ఓటమి చెందిన టీడీపీ కూటమి కలయికతో కూటమి అభ్యర్ధి గెలుపు ఉహించిన దానికంటే ఎక్కువ మెజార్టీ వచ్చింది. వర్మ గెలిచిన అనంతరం జనసేన బీజేపీ పార్టీల నాయకులను దూరం పెడుతూ వస్తున్నారని చిన్నచిన్నగా చర్చలకు దారి తీసింది. ఇటీవల కాలంలో జరిగిన కొన్ని పరిణామాలతో మిత్ర పార్టీలను పూర్తిగా విస్మరించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే వేగేశన ఒక్కడే కార్యక్రమాలు అన్నీ చేసుకుంటూ బీజేపీ జనసేన నేతలను పిలవకుండా అవమానిస్తున్న పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయిన స్థానిక

మిగతా 2 లో...

400 బస్తాలరేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-తాళ్లూరు : పేద వర్గాలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమమార్గంలో తరలిస్తుండగా విజిలెన్సు సీఐ ఎన్ రాఘవరావు ఆధ్వర్యంలో లారీని ఆపి పరిశీలించగా 400 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్న ఘటన గురువారం వేకువజామున బొద్దికూరపాడు వద్ద జరిగింది. అందిన సమాచారం మేరకు కొందరు అక్రమార్కులు బొద్దికూరపాడు కేంద్రంగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్నారు. ఆగ్రామంలో నిల్వ వుంచిన రేషన్ బియ్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా గురువారం వేకువ జామున లారీలో తరలిస్తున్నారు. గ్రామస్తులు కొందరు విజిలెన్సు అధికారులకు సమాచారం ఇవ్వటంతో విజిలెన్సు అధికారులు దారిలో నిఘా ఉంచారు. ఈ తరుణంలో బొద్దికూరపాడు నుండి చింతపాలెం వెళ్లే మార్గంలో లారీని ఆపి పరిశీలించారు. లారీలో కొన్ని బస్తాలు రేషన్ బస్తాల్లో సీల్‌లతో వున్నాయి. కొంత బియ్యాన్ని తెల్లగోతాల్లో ధాన్యంలా నమ్మించేందుకు లారీలో ముందు వెనుక వేసి వున్నారు. తెల్లగోతాల్లో ధాన్యంలా నమ్మించేందుకు లారిలో ముందు వెనుక వేసి వున్నారు. వాటిని లెక్కించగా 400 బస్తాలు 18,400కేజీ ల రేషన్ బియ్యం వున్నట్లు నిర్ధారించారు. పట్టుబడ్డ రేషన్ బియ్యంవాహనాన్ని తాళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విజిలెన్సు అధికారులు,ఎన్ఫోర్సుమెంట్ అధికారులు కేసునమోదు అనంతం ఆ బియ్యాన్ని చీమకుర్తి ఎమ్ఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్సు ఎస్సై జి. నాగేశ్వరరావు, ఎన్ఫోర్సుమెంట్ డిటీ వివిప్రసన్న, వీసీ మాగంటి సురేష్ తదిత రులు పాల్గొన్నారు. మండలంలో ఎన్నడూ లేని విధంగా 400 బస్తాల రేషన్ బియ్యం పట్టుబడటంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు
ప్రతి కార్యకర్తకు అండ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశం పార్టీలో సభ్యత్వ నమోదు చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో సభ్యత్వం కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.అలానే ఎన్నడు లేని విధంగా తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాలుగా కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టి కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన ప్రమాదం జరిగిన కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవడం లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందన్నారు.ప్రస్తుతం 100 రూపాయలతో సభ్యత్వం చేసుకుంటే రెండు లక్షలు ఉన్న ప్రమాద బీమా రూ.5 లక్షల వరకు పెంచిందన్నారు.అలానే సహజ మరణానికి రూ.10వేల బీమా సౌకర్యం కూడా వస్తుందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కూడా సభ్యత్వ నమోదు ఈవిధిగా చేసుకోవాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు. సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, దోసపాటి బ్రహ్మంగౌడ్, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, బాచి చిన్న బాలకోటిరెడ్డి, ఆకుతోట శ్రీను, చెక్కా గంగయ్య,చెక్క హనుమంతు, కోతుల సుబ్బారావు పాల్గొన్నారు.

'కూటమి'లో కుంపటి

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. మారో వైపు మాస్ క్లాస్ ఫాలోయింగ్ ఉన్న ఉన్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ బాపట్ల జరుగుతున్న కూటమి రాజకీయాలపై అంత దృష్టి పెట్టినట్లు కనిపించటం లేదు. వర్మను గెలిపించమని నాడు ప్రచారం చేసిన అన్నం సతీష్ నేడు బాపట్ల జరుగుతున్న పరిణామాలపై దృష్టి పెట్టాలని ఆయన అభిమానులు కోరుతున్నారు. బాపట్ల రాజకీయాల్లో సతీష్ దృష్టి పెడితే బాపట్ల నియోజకవర్గంలో రాజకీయ పెను తుఫాన్ తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

- మరోవైపు ఇటీవల కాలంలో బాపట్ల సూర్యలంక తీరంలోని ముఖద్వారం వద్ద ఒక వైపు టీడీపీ మరో వైపు జనసేన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా జనసేన ఫ్లెక్సీని తొలగించి టీడీపీ ఫ్లెక్సీని ఏర్పాటు చేయటం వివాదాస్పదమైంది. జనసేన ఫ్లెక్సీని టీడీపీ నాయకులు కావాలనే తొలగించారని జనసేన నాయకులు భగ్గుమంటున్నారు. ఈ విషయంపై సామాజిక మాధ్యమాల్లో తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధినాయకులు చొరవ తీసుకుని బాపట్ల కూటమి నాయకుల మధ్య సయోధ్య చేయకుంటే మాటల యుద్ధం జరిగే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కనిగిరి మున్సిపాలిటి అభివృద్ధి చేద్దాం

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారావు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరిలోని అన్ని వార్డుల్లో ఉన్న ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. నాగుల చెరువును ఆహ్లాదకరమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడానికి కౌన్సిల్ తీర్మాణం ఇస్తే కనిగిరి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కనిగిరిలో వాహన దారులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. పార్టీలకు అతీతంగా కౌన్సిలర్ సభ్యులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు పూర్తి చేసిన పనులకు అధికారులు సకాలంలో బిల్లులు చెల్లిం చడం లేదని దీంతో మిగతా పనులు పనులు నత్త నడకన సాగుతున్నాయని ఫిర్యాదు చేశారు. మున్సిపల్ అధికారులు ప్రవేశపెట్టిన అజెండా విషయాలను పాలకవర్గ సభ్యులు ఆమోదించడం జరిగింది. చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో సైడ్ కాలువల్లో పూడికతీత పనులు, విద్యుత్తు టవర్స్ ఏర్పాటు, ఆక్రమణల తొలగింపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కౌన్సిలర్ కౌశల్ సభ్యులతో పాటు కమిషనర్ డానియల్ జోసఫ్ పాల్గొన్నారు.

ఇంకో దారి లేదు..

మార్కాపురం పట్టణంలో ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర - మార్కాపురం : రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అంతంకంతకు పెరుగుతుండటంతో అధికార యంత్రాంగం ఆక్రమణల తొలగింపుపై దృష్టిసారించింది. మార్కాపురం నియోజకవర్గ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో మున్సిపల్, పోలీస్ అధికారులు గురువారం తెల్లవారు జాము నుంచే పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను బుల్డోజర్ల సహాయంతో కూల్చి వేశారు. ఆక్రమణలను తొలగించాలని కోరుతూ మున్సిపల్ అధికారులు గత 15 రోజుల క్రితం సంబంధిత వ్యక్తులకు నోటీసులను జారీ చేయడం జరిగింది. అయితే వారు అందరు స్పందించకపోవడంతో మున్సిపల్ అధికారులు పోలీసుల సహాయంతో మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున ఆక్రమణల తొలగించడం జరిగింది. డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో ప్రధానంగా ఒకే ఒక మెయిన్ రహదారి ఉండడంతో నిత్యం వేలాది వాహనాలు, వేల సంఖ్యలో ఆ రహదారి వెంట ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు రెట్టింపు అవుతుంది. ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో అనేక సందర్భాల్లో అన్ని రాజకీయ పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, అటు మున్సిపల్ అధికారులను ఇటు పోలీసు అధికారులను కోరడం జరిగింది. స్థానిక కోర్టు సెంటర్ నుండి కంభం బస్టాండ్, పాత బస్టాండ్, దోర్నాల బస్టాండ్, లక్కీ షో రూమ్‌ల మీదుగా ఆర్టీసీ డిపో వరకు ఆక్రమణల తొలగింపు కార్యక్రమం జరిగింది. రహదారికి ఇరువైపులా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సైడ్ కాలువల హద్దులు దాటి నిర్మించిన కట్టడాలను అధికారులు ప్రామాణికంగా తీసుకుని కూల్చివేయడం జరిగింది. పాత బస్టాండ్‌లో సెంటర్‌లో అనేక దశాబ్దాలుగా పూల మార్కెట్ కొనసాగుతుంది. ఇక్కడ దాదాపుగా 25 కు పైగా తోపుడు బండ్లు ఉండడంతో ట్రాఫిక్ సమస్య జటిలంగా ఉంటుంది. ఈ ఆక్రమణల తొలగింపులో భాగంగా వాటన్నింటినీ తొలగించారు. అలాగే పట్టణంలోని కంభం బస్టాండ్ నుండి శ్రీనివాస థియేటర్ వరకు గల రహదారికి ఆనుకొని పెద్ద ఎత్తున బంకులు వెలిశాయి. దీంతో ఆ రహదారి కూడా ట్రాఫిక్ సమస్యకు కేరాఫ్ గా మారింది. ఆక్రమణల తొలగింపు కార్యక్రమం ప్రారంభం కాగానే కంభం రహదారిలో గల చిరు వ్యాపారులు తమ తమ బంకులను స్వచ్ఛందంగా తొలగించుకోవడం జరిగింది. ఆక్రమణల తొలగింపు కార్యక్రమం జరుగుతుండడంతో ప్రధాన రహదారులన్నీ రేకులు ఇతర వ్యర్థ పదార్థాలతో నిండిపోయాయి. ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం డీఎస్పీ డాక్టర్ యు నాగరాజు సీఐ పీ సుబ్బారావు మున్సిపల్ కమిషనర్ నారాయణరావుల పర్యవేక్షణలో జరిగింది. వేకువజామునుండే అధికారులు పట్టణంలో అటు ఇటు కలియ తిరుగుతూ ఆక్రమణలను తొలగించాలని పదేపదే హెచ్చరిస్తూ ముందుకు కదలడం జరిగింది. పట్టణంలోని గాంధీ పార్క్ చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించడం జరిగింది. గతంలో ఈ పార్కు చుట్టూ పెద్ద ఎత్తున ఆక్రమణలు ఉండడంతో పార్కు కనిపించేది కాదు. ఎస్‌వికెపి డిగ్రీ కళాశాల రహదారిలో గల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన లక్కీ షో రూమ్ గోడలను మున్సిపల్ అధికారులు కూల్చివేసేందుకు వెళ్లగా అందులో పనిచేసే సిబ్బంది అడ్డుకున్నారు. అంతేకాకుండా సిబ్బంది రోడ్డుపై అధికారుల దుందుడుకు చర్యకు నిరసనగా ధర్నా చేపట్టారు. దీంతో కొద్దిసేపు పోలీసులకు లక్కీ షో రూమ్ సిబ్బంది మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గతంలో ఓఎస్‌డిగా ఏవి రంగనాథ్ పనిచేసిన కాలంలో 2006 సంవత్సరంలో పట్టణంలో మొదటిసారిగా ఆక్రమణల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అనంతరం ప్రధాన రహదారిలో డివైడర్లను ఏర్పాటు చేయడం జరిగింది. దాంతో అప్పట్లో కొంతవరకు ట్రాఫిక్ సమస్యకు పరిష్కారము లభించినట్లయింది. 2006 తర్వాత పట్టణంలో తిరిగి ఆక్రమణలను తొలగించకపోవడం, మరోవైపు పట్టణంలో రోజు రోజుకు జనాభా సంఖ్య పెరిగిపోతుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాల్చిందని చెప్పవచ్చు. తిరిగి 18 సంవత్సరాల అనంతరం అధికార యంత్రాంగం ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అలాగే ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆక్రమణల తొలగింపు సందర్భంగా పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా ఉండేందుకు డి.ఎస్.పి డాక్టర్ యు. నాగరాజు ఆదేశాలతో సీఐ పి. సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీస్ శాఖ గట్టి చర్యలు తీసుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు పట్టణ రూరల్, ఎస్సైలు ఎం. సైదాబాబు, ఎం. అంకమ్మరావు, డాక్టర్ రాజామోహన్‌రావు, హరుణ్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపుపై
అధికారులు ఏకపక్ష నిర్ణయం
- మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ ఆరోపణ

మార్కాపురం పట్టణంలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమానికి సంబంధించి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులుగా ఉన్న తమను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలతో అధికార యంత్రాంగం ముందుకు వెళుతుందని మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ అధికారుల తీరుపై విమర్శలు గుప్పించారు. గురువారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా కానీ లేదా ఆక్రమణల తొలగింపు విషయానికి మేము ఎంత మాత్రము వ్యతిరేకం కాదని అన్నారు. కనీసం మా సలహాలు, సూచనలు కూడా తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తొలగింపు కార్యక్రమానికి సంబంధించిన సమావేశాలకు కూడా మాకు ఆహ్వానం లేదని ఆయన వాపోయారు. మున్సిపాలిటీ అంటే కేవలం పట్టణంలో చెత్త తొలగించడం, బజార్లలో సున్నం కొట్టడం మాత్రమే కాదని, అభివృద్ధిలో కూడా మేము భాగస్వాములం అన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.

విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ వారిచే జిల్లాలోని మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలంలో గల చిన్నారి కట్ల జంక్షన్ సిద్దవరం గ్రామాల మధ్య 35.50కోట్ల నిధులతో నిర్మించనున్న, 132/33కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని లైన్ పనులను గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్గా ప్రారంభించగా, ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా హాజరై విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యుత్ ఉపకేంద్రం ద్వారా కొనకనమిట్ల కనిగిరి ,పొదిలి ,మరిపూడి హనుమంతునిపాడు, మండలాలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా జరుగుతుందని వ్యవసాయ రంగానికి గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్తు అందించడంతోపాటులో వోల్టేజ్ సమస్య హెచ్చుతగ్గులను సమస్యలు లేకుండా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. మండల టీడిపి అధ్యక్షుడు ఏం బాబురావు, తెలుగు యువత నాయకులు పెరిక సుక్కు దేవ్, ముప్వా కాటమరాజు క్లస్టర్ ఇంచార్జి కే కాశిరెడ్డి ,జవ్వాజి భాషాపతి నాయుడు భీమాంజనేయరెడ్డి, తాతిరెడ్డి వరుకుటి వెంకటరామిరెడ్డి ఏదుపాటి వెంకట లక్ష్మీనారాయణ చౌదరి విద్యుత్ అధికారులుఏపీ డిసియల్ ఎస్సీఈ వెంకటేశ్వరరావు, ట్రాన్స్కో ఎస్సీ శ్రీనివాసరావు ,కనిగిరి ఆర్డీవో కేశవ వర్ధన్ రెడ్డి కొనకనమెట్ల పొదిలి మండలాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిభిరం 2024-25 కార్యక్రమంలో భాగంగా రెండోవ రోజు గురువారం శీలంవారిపల్లి గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని కోదండ రామస్వామి దేవస్థానం, కదిరి బాబురావు వాటర్ ప్లాంట్, ప్రాథమిక పాఠశాలకు పెయింటింగ్, రహదారులను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. అనంతరం విద్యార్థులు గ్రామస్తులతో మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి రఘుపతి, ఎన్ ఎస్ ఎస్ ఇన్చార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ పి శ్రీవిద్యా,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పూడికతీత

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల గ్రామ పంచాయతీలో గత 5సంవత్సరాలనుండి పుడకుపోయినటువంటి డ్రైనేజి కాలువలు, రోడ్లకు ఇరువైపులా ఉన్నటు వంటి జంగిల్‌ను, గత ప్రభుత్వం పట్టించుకోలేదు అని గ్రామస్తులు, కొమరోలు మండల టీడీపీ అధ్యక్షులు డాక్టర్ బొనేని వెంకటేశ్వర్లుకి తెలియజేయగా వారు వెంటనే స్పందించి, డ్రైనేజి కాలువలను, రోడ్ల వెంబటి ఉన్న చెత్త, చెట్లను తొలగించడం జరిగినది, ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్వది వెంకటేశ్వర్లు, బొమ్మిని శ్రీనివాసులు, మేకల పెద్దనరసింహ, మేకల సారి పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని కొమరోలు, యండ్రపల్లి గ్రామలలో గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. యండ్రపల్లి హెూమియోపతి డాక్టర్ యాకోబు, కొమరోలు సిహెచ్ఓ శ్రీకాంత్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధికి గురైన వారు ముందస్తు వైద్యం చేయించుకోవడం వల్ల వ్యాధి నయం కావడం జరుగుతుందని వారు అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చని ఆయన తెలియజేశారు. గుట్కా, సఫారీ, ఖైని, మందు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి సంభవిస్తుందని తెలియజేశారు. ఆడ వారిలో రొమ్ము క్యాన్సర్ ఇంట్లోనే గుర్తుంచుకోవచ్చని అవగాహన కల్పించారు. ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్షణ అన్నారు. సార్డ్ సంస్థ కోఆర్డినేటర్ పులిచెర్ల గురవయ్య, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్స్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-టంగుటూరు: టంగుటూరు మండలం కారుమంచి గ్రామంలో గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఈదర ప్రభాకర్ రావు గారు పనులను ప్రారంభించారు, ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి రాష్ట్ర మేరీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య సహకారంతో కారు నుంచి గ్రామం లో పాత ఎస్సీ కాలనీలో 30 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కారుమంచి గ్రామ సర్పంచ్ మన్నం శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి మేడికొండ రవీంద్ర బీసీ నాయకులు ఆత్మకూరు శ్రీనివాస్ మన్నం శ్రీను దగ్గుబాటి పృథ్వి, టిడిపి జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రీ సర్వే తప్పులను సరిచేస్తాం

విశాలాంధ్ర-ముండ్లమూరు : గతంలో జరిగిన భూముల రి సర్వేలో తప్పులను సరి చేస్తామని రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఏ స్రవంతి తెలిపారు. మండలంలోని పోలవరం గ్రామంలో గురువారం రి సర్వే పై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో రైతులు పది అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల భూముల వివరాలు రీ సర్వేలో తప్పుగా నమోదయి ఉంటే, దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఇరువురిని సమక్షంలో సరి చేస్తామని అన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. ఈ గ్రామ సభలో మండల సర్వేయర్ సిహెచ్ కోటంరాజు, గ్రామ సర్వేయర్ ఎం రామకృష్ణ. వీఆర్వో సిహెచ్ బ్రహ్మ తేజ. రైతు కొర్రపాటి బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముండ్లమూరు ఎస్ ఐ పై నాగరాజు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బుస్సా సాయి ప్రసన్న కుమార్ రెడ్డి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారంతో పోలీసులు శివ సాయి కూల్ డ్రింక్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఏసీ బ్లాక్, క్లాసిక్ విస్కీ 12 క్వార్టర్స్ బాటిళ్లు అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపరచాలి

విశాలాంధ్ర-కొమరోలు :
విద్యార్థుల సామర్థ్యాలు ఉన్నతంగా ఉండునట్లు వారిని తీర్చిదిద్దాలని ఎంఈఓ-2 బొర్రా వెంకటరత్నం అన్నారు. బుధవారం అయ్యావారిపల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ-2 బొర్రా వెంకట రత్నం సందర్శించటం జరిగినది. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను, వర్క్ బుక్‌లను పరిశీలించడం జరిగింది. పాఠశాలలోని రికార్డులను పరిశీలించటం జరిగినది. ప్రధానో పాధ్యాయుడు, ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. విద్యార్థుల సామర్థ్యాలు ఉన్నతంగా ఉండునట్లు వారిని తీర్చిదిద్దాలని వారిని కోరడం జరిగినది. విద్యార్థుల సంఖ్యను పెంచవలెనని కోరడం జరిగినది. ఎఫ్. ఎ-2 పరీక్షలు నిర్వహించిన వెంటనే దిద్ది మార్కులను ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయాలని సూచించటం జరిగినది. అపార్ ఐ.డిని అందరు విద్యార్థులు కలిగి ఉండాలని అందుకొరకు కృషి చెయ్యాలని కోరటం జరిగినది. అపార్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరటం జరిగినది. నాణ్యమైన మధ్యాహ్న భోజనంను విద్యార్థులకు అందించాలని సూచించటం జరిగినది. పాఠశాల పరిసరాలు, వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తన చర్యలు తీసు కోవాలి అని ప్రధానోపాధ్యాయునికి సూచించటం జరిగినది. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి. ఆంజనేయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

- ఉప విద్యాశాఖాధికారి

విశాలాంధ్ర-కంభం : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాలను ఉప విద్యాశాఖాధికారి బి.శామ్యూల్ జాన్, ఎంఈఓ-2 శర్వాణి తనిఖీ చేశారు. విద్యార్థులతో కలసి భోజనం రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మెనూ, బోజనాల రుచి,నాణ్యతా ప్రమాణాల గురించి విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వంట నిర్వాహకులకు భోజనాల రుచి,నాణ్యత, పరిశుభ్రతల గురించి సూచనలు చేసారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు నందం.శ్రీనివాసరావు, సీఆర్పి. మురళీమోహన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదిగల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : నవంబర్ 11 తేదీన ఒంగోలులో జరిగే మాదిగల ఆత్మీయ సమావేశ సదస్సును జయప్రదం చేయాలని పుల్లల చెరువు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు పిలుపునిచ్చారు. ఒంగోలులో జరిగే మాదిగల ఆత్మీయ సమావేశ సదస్సు పోస్టర్లను మాదిగ నాయకులతో కలిసి ఆవిష్కరింశారు. అనంతరం పుల్లల చెరువు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు మాట్లాడుతూ దండోరా 30 ఏళ్ల కింద మాదిగల హక్కుల కోసం ఏర్పడిన సంఘమని, ఉమ్మడి రిజర్వేషన్లతో అధిక జనాభా గల మాదిగలు నష్టపోతున్నారని ప్రకాశం జిల్లా ఈదుమూడిలో 14 మందితో పురుడుపోసుకున్న ఈ సంఘమని ఆయన అన్నారు. నేడు భారతదేశ రాజకీయాలను ప్రభావితం చేసేంతలా ఓ మహాశక్తిగా తయారైంది. ఓడిపోతున్న జాతిని గెలిపించడానికి జరుగుతున్న మాదిగ దండోరా పోరాటానికి మూడు దశాబ్దాలు కావస్తుంది. అయినా ఎప్పటికీ నిత్య చైతన్యంతో, రెట్టింపు ఉత్సాహంతో ఉద్యమం కొత్త పంథాను అందుకుంటూ ఎదుగుతుందే తప్పా... ఎక్కడా తగ్గడం లేదు. ఓ న్యాయమైన డిమాండ్ కోసం మూడు దశాబ్దాలుగా అలుపు లేకుండా కృషి చేస్తున్నది. మాదిగలను విస్మరిస్తే... ఆ రాజకీయ పార్టీలకు పరాభవం తప్పని పరిస్థితులు నెలకొనేలా ఓ స్పష్టమైన సిద్ధాంతంతో మాదిగ దండోరా ఉద్యమం సాగుతోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బడిపాటి ఓబులు మాదిగ, బంక శ్రీను మాదిగ,బడిపాటి లక్ష్మయ్య మాదిగ, లింగంగుంట్ల, దాసు మాదిగ,బంక చిన్న వెంకటయ్య మాదిగ, ఆరేవుల ఏసోబు మాదిగ, లింగంగుంట్ల ప్రసాద్ మాదిగ, బడిపాటి టైటాన్ మాదిగ, బడిపాటి ఏసురత్నం మాదిగ, బంక పెద్ద వెంకటయ్య మాదిగ, లింగంగుంట్ల వెంకటేష్ మాదిగ,రావూరి వెంకటయ్య మాదిగ పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలి

విశాలాంధ్ర-పామూరు : పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించడం శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి అన్నారు. గురువారం మండలంలోని వగ్గంపల్లి మెయిన్ అంగన్వాడీ కేంద్రం నందు ప్రపంచ శిశు సంరక్షణ దినోత్సవం సందర్భంగా తల్లులు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి1000 రోజుల వరకు పిల్లల సంరక్షణ ఎంతో ముఖ్యమని. రెండు సంవత్సరముల వరకు చిన్నారుల పెరుగుదల, అభివృద్ధి, ఆరోగ్యం అత్యంత కీలకమన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, తదుపరి ఆహారంలో పోషకాలను జోడించి ఇవ్వాలన్నారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పోషకాహారం శిశువు పుట్టుక తర్వాత ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుందని, తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాల శుభ్రత, పోషకాహారం, తాగే నీరు, పీల్చే గాలి, రోగ నివారణ, టీకాలు, వ్యాధినిరోధకత పెంపు తదితర విషయాలపై తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఎక్కువ శాతం మరణాలు పుట్టిన తర్వాత 28 రోజుల కాలంలోనే సంభవిస్తున్నాయని, సరైన సంరక్షణ పద్ధతులను పాటిస్తే మరణాల రేటును తగ్గించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎల్. దేవి శ్రీ, సహాయకురాలు నారాయణమ్మ గ్రామంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

జాతీయ క్యాన్సర్ దినోత్సవం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ద్వారా క్యాన్సర్ గురించి అవగాహన ర్యాలీలు గురువారం నాడు నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ కృష్ణ చైతన్య డాక్టర్ రవికిరణ్ డాక్టర్ మల్లికార్జునరావు డాక్టర్ ఉమిర సంయుక్తంగా ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న 30 సంవత్సరాలు దాటిన మహిళల్లో గర్భాశయ , రొమ్ము క్యాన్సర్ సంబంధించి తగిన అవగాహన కలిగి ఉండాలని., ముందు జాగ్రత్తలు తీసుకోవాలని,అనుమానం ఉన్న ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. పురుషులలో ఊపిరి తిత్తులు జీర్ణకోశ ము, నోట్లో పుండ్లు ఉన్న ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. ఈ నెల లో జరగబోయే ఇంటింటి సర్వేలో ప్రతి ఒక్కరు సహకరించి వివరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుబ్బారావు, సూపర్వైజర్లు శ్రీనివాసరావు సురేష్ బాబు జ్యోతి సుజాత గారు, ఎమ్మెల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైలం సన్నిధిలో 'ఆకుపాటి'

విశాలాంధ్ర-పామూరు : శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానమును ఆకుపాటి రమణయ్య, ఆయన తనయుడు ఎంపీటీసీల జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్‌లు కుటుంబ సభ్యులతో గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు ఆలయ నిర్వాహకులు అందజేశారు.

రైస్ మిల్లులో ఆర్డీఓ తనిఖీ

80 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతల పాడులోని వడ్డెరపాలెం సమీపంలో నున్న నాగరాజా ట్రేడర్స్ రైస్ మిల్‌పై ఒంగోలు ఆర్డీవో కే లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో సంతనూతలపాడు మద్దిపాడు తహసీల్దార్లు వేమూరి ఆదిలక్ష్మి, ఎం సుజన్ కుమార్‌తో కూడిన బృందం బుధవారం అర్ధరాత్రి దాడి చేశారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ఒంగోలు ఆర్డీఓ ప్రసన్న సదరు సంతనూతలపాడు రైస్ మిల్లుపై దాడి చేసారు. రేషన్ బియ్యం విడిగా నిల్వలు స్టాకు ఉన్నట్టు గుర్తించి జిల్లా పౌర సరఫరాల అధికారిణి పద్మశ్రీ సివిల్ సప్లై అధికారులకు ఫోన్లో సమాచారం అందించారు. తదుపరి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారిణి పద్మశ్రీ, ఒంగోలు సింగరాయకొండ కేంద్రాల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాహ సిల్దార్లు. బి రాజ్యలక్ష్మి, శివరామకృష్ణ ఫుడ్ ఇన్స్పెక్టర్ వంశీ బృందం సదరు నిల్వ ఉంచిన రైస్ మిల్ కు విచ్చేశారు. రైస్ మిల్లులో 50 కేజీలు గల 500 బస్తాల పాలిష్ చేసిన బియ్యం సిద్ధంగా ఉంచినట్లు అధికారులు గుర్తించారు.

మిగిలిన బియ్యం రాశులుగా నిల్వ చేసారు. సంతనూతలపాడు చుట్టుపక్కల రేషన్ డీలర్ల నుండి 88 బస్తాల రేషన్ బియ్యం గోతాలతో మినీ లారీ ద్వారా రైస్ మిల్లుకు చేర్చుకొని లోపల ఆగి ఉన్నది ఆ వాహనాన్నీ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ముఠా కూలీలతో రాసులలో నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని గోతాలకు నింపి కాటాలు వేయించగా 50 కేజీలు సంబంధించి 1600 బస్తాల రేషన్ బియ్యం అధికారులు లెక్కల్లో తేలినది వాటిని లారీల ద్వారా ఒంగోలు సింగరాయకొండ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాహ సిల్దార్లు రాజ్యలక్ష్మి, శివరామకృష్ణ ఎఫ్ ఐ. గుణ వంశి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ్ తేజ, ఆర్డీవో కార్యాలయ ప్రతినిధులు వి. మనోహర్ రెడ్డి, కే.సాయి పవన్, వీఆర్వో వెంకటస్వామి చీమకుర్తిలోని రైస్ మిల్లుకు తరలించారు. నాగరాజా ట్రేడర్స్ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వలపై ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు రాజ్యలక్ష్మి, శివరామకృష్ణ, ఫుడ్ ఇన్స్పెక్టర్ గుణవంశీ కేసు నమోదు చేశారు.

బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-పీసీపల్లి : పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగం గా గత నెల 23న మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన వ్యాసరచన పోటీలలో గెలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు గురువారం స్థానిక ఎస్సై జి కోటయ్య బహుమతులు పంపిణీ చేశారు. ఈ పోటీలలో భాగంగా నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి చందు మొదటి బహుమతి అందుకోగా రెండవ బహుమతిని కేజీబీవీ హై స్కూల్ విద్యార్థిని వి మని చందన మూడవ బహుమతిని పెద అలవలపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి వి సంజీవ్ నిలిచాడు. ఎస్సై కోటయ్య విజయతలను వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందించి బహుమతులు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించిన అధ్యాపక బృందానికి పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను కలిసిన ఎంపీపీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు దంపతులు సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణిలు గురువారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై విజయం సాధిద్దాం

విశాలాంధ్ర-పీసీపల్లి : క్యాన్సర్ వ్యాధిపై సమిష్టిగా పోరాడి విజయం సాధిద్దామని ఎమ్ ఎల్ హెచ్ పి సౌజన్య పెద అలవలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు సుబ్రహ్మణ్యం అన్నారు. అందరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహిద్దాం క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుంచి రక్ష అనే నినాదాలతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సౌజన్య ప్రధాన ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం ఆశా కార్యకర్తలు మాలకొండమ్మ విజయలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-పీసీపల్లి : నేడు పిసిపల్లి మండలంలో శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పర్యటించనున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య తెలిపారు. నేడు జరిగే సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరవుతారన్నారు. మండలంలోని 18 పంచాయతీల పరిధిలోని నాయకులు గ్రామస్తులు ఏమైనా సమస్యలు ఉంటే అర్జీల ద్వారా శాసనసభ్యుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండల సర్వసభ్య సమావేశం నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో ప్రభాకర్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల అధికారులందరూ పూర్తి సమాచారంతో హాజరుకావాలని సమావేశానికి కిందిస్థాయి అధికారులను పంపిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంధన సర్దుబాటు, విద్యుత్ కొనుగోలు చార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచడంపై కిరోసిన్ లాంతర్లతో ప్లే కార్డులతో వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, పలు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రంగాల నాయకులు పాల్గొన్న ఈ నిరసనలో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రజల కోసం నిలబడాలని ప్రతిజ్ఞ చేశారు. నాయకులు తమ ప్రసంగాల్లో ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, పెంచిన ఛార్జీలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ఇంధన ఛార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం సరికాదు. ఇది సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. విద్యుత్ ధరలు పెరగడం వలన వినియోగదారులకు అధిక భారంగా మారుతోంది" అని అన్నారు.

కాంగ్రెస్ చైర్మన్ కైపు వెంకట కృష్ణ రెడ్డి, డాక్టర్ చిలక అనిల్, ఒంగోలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు టీ నాగ లక్ష్మి, ఒంగోలు నియోజక వర్గ సమన్వయకర్త బీఆర్ గౌస్, సంతనూతల పాడు నియోజకవర్గ సమన్వయకర్త పలపర్తి విజేష్ రాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జున్ రావు జిల్లా, ఎన్టీయూసీ అధ్యక్షులు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రిహానా భాను, తెలగపూడి బుజ్జి బొడ్డు సతీష్ నారు తిరుమల నాయుడు, సుధీర్, ఎస్కే రసూల్, గిడియాన్, గొరంట్ల కోటేశ్వరరావు, ముల్లా జిలాని, నిశసం ఇమ్మానియేల్, మరియమ్మ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలిచిదే టీడీపీ

- గౌరీ అమర్నాథ్

విశాలాంధ్ర - చీరాల : అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్న దేశానికి ప్రతిపక్ష పాత్ర వహించినా ప్రజల పక్షాన నిలిచిన ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం అని యువనేత మద్దులూరి గౌరీ అమర్నాథ్ అన్నారు.గురువారం చీరాల కొత్తపేటలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గౌరీ అమర్నాథ్ ప్రారంభించారు.గౌరీ అమర్నాథ్ మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో ఎన్నో ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చాయి,పోయాయి కానీ,పార్టీ మాత్రం ప్రజలపక్షనా నిలబడి పోరాడు తుందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.2 లక్షల ప్రమాద బీమా ప్రవేశపెట్టి, ఇప్పుడు ఈ పరిమితిని రూ.5 లక్షలకు పెంచింద న్నారు.టీడీపీ కార్యకర్తల పిల్లల చదువులు ఆర్థిక సమస్యలతో ఆగిపోతే వారికి అండగా నిలుస్తోంద ని,అనారోగ్యానికి గురై చికిత్సకు నిధులు అవసరమైతే ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. వివాహాలకు,జీవనోపాధికి సాయం చేస్తూ, ఎప్పటికప్పుడు కార్యకర్తల జీవితాల్లో పార్టీ వెలుగులు నింపుతోందని,కార్యకర్తలు పడ్డ కష్టాన్ని గుర్తించి, ఇంటర్నేషనల్ స్థాయి ఉద్యోగాలు,కెరీర్ గైడెన్స్, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోంద న్నారు. ప్రజా సమస్యల కోసం టీడీపీ కార్యకర్తలు గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేస్తోందని,తీర్మానాలు అమలు పర్యవేక్షిస్తూ, నాయకత్వానికి వారధిగా నిలుస్తుంద న్నారు.పార్టీ కార్యాలయానికి వచ్చే ప్రతి కార్యకర్తకు ఆతిథ్యం ఇచ్చి,వారి సమస్యలకు పరిష్కారాలు చూపుతోందన్నారు. నిరంతరం ప్రజాస్వామ్య స్ఫూర్తితో, విలువలను పాటిస్తూ ప్రజల ఆదరణను పొందుతున్న పార్టీ తెలుగుదేశమన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామపార్టీ అధ్యక్షులు మధు బాబు,కౌతవరపు జనార్ధన్,నాగేశ్వర రావు,గజవల్లి శీను, ఉల్లిపాయల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన మహాసభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: మాదిగల ఆత్మీయ సమ్మేళన మహాసభను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ఎంఎస్పీ అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో గురువారం మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలులో ఈనెల 11న జరిగే మహాసభకు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే ఆయన పోరాటాలతోనే దేశ సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్లను రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చునని తీర్పు ఇచ్చిందని తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారం 59 కులాల వారికి న్యాయం జరుగు తుందని తెలిపారు. లక్కిపోగు సమన్, తమ్ములూరి ప్రభుదాసు, కోటేశ్వరరావు, పాటిబండ్ల సాంబయ్య, బండి రాజా, ఆదియ్య, బిరుదుల ప్రేమ్‌చంద్, ప్రవీణ్, లక్కిపోగు ఆనంద్, రవి తదితరులు ఉన్నారు.

ఆకాశాన్నంటిన బర్లీ పొగనారు ధరలు

విశాలాంధ్ర - కారంచేడు : గత రెండు సంవత్సరాల నుండి పొగాకు ధరలు అశాజనకంగా ఉండటం వలన, మిరప పంటలో విపరీతమైన నష్టాలు చవి చూడటంతో ఎక్కువ మంది రైతులు ఈ సంవత్సరం కారంచేడు మండల పరిధిలో చాలా గ్రామాల్లో బర్లీ సాగుకి సిద్దపడ్డారు.కాని గత నాలుగు రోజుల నుండి నారు రేటు ఒక్క సారిగా ధర రూ.800 నుండి రూ.5,000లకు పెరిగింది. గత నెలలో కురిసిన వర్షాలకు నారు ఎక్కువ భాగం చనిపోవటంతో పాటు నవంబర్ నెలలో అందరు రైతులు ఒక్కసారిగా నాట్లకు సిద్ధం కావటం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. సకాలంలో సాగు చేయాలని రైతులు పట్టుదలతో ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - అద్దంకి : ప్రకృతి వ్యవసాయం తోనే మానవాళికి ఆరోగ్యం అని ప్రకృతి వ్యవసాయం బాపట్ల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ అన్నారు.మండలంలోని గోవాడలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకుండా దేశవాళీ వరి రకాలను పండిస్తున్న నరిశెట్టి రమేష్ బాబు పొలాలను గురువారం మండల వ్యవసాయాధికారి కొర్ర పాటి వెంకటకృష్ణతో కలిసి పరిశీలించారు. రత్న జోడి, జమ్ము తావి,ఇన్నపూసాంబ,చంద్ర గుండు,కాలా బట్టీ,కొల్లం, మధు మాలతి వంటి పది రకాల పురాతన దేశీ రకాలను రమేష్ బాబు తన పది ఎకరాల భూమిలో పండిస్తూ పలు వురు రైతులకు విత్తనాలను సరఫరా చేయడం వారి ద్వారా కూడా రసాయన ఎరువులు పురుగుమందులు వాడకుండా పలు రకాల కషాయాలు వాడి పంటలు పండిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కోకిల,వనజారాణి పద్మలత ,నరేంద్ర పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కొరిశపాడు : ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాలనుసారం జిల్లా డిఎమ్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్యాన్సర్‌పై అవ గాహన కార్యక్రమంలో భాగంగా మేదరమెట్ల ఆరోగ్య కేంద్రం నుండి గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్ర మంలో డాక్టర్ చిట్టిబాబు అందరికీ క్యాన్సర్ పరీక్షలు ముందస్తుగా చేయించుకోవాలని ఇంటింటికి తిరిగి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి పరీక్షలు నిర్వహిస్తారని సందేహించకుండా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడానికి ముందుకు రావాలని కోరారు.హరికృష్ణ మాట్లాడుతూ దేశంలోని అతి ప్రమాదకరమైన క్యాన్సర్ పట్ల అపోహ చెందకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల క్రమం తప్పకుండా ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగించుకొని పరీక్షలు చేయించుకుంటూ ధైర్యంగా వ్యాధిపై పోరాటం చేయడానికి సన్నద్ధం కావాలన్నారు.డాక్టర్ నిఖిల రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలందించ డానికి సిద్ధంగా ఉండాలని ఆరోగ్య కేంద్ర సేవలను తెలుసుకొని క్యాన్సర్ వ్యాధి నిర్ధారణపై అవగాహన పెంచుకొని క్రమం తప్పకుండా మందులు వాడుకుంటే తక్కువ సమయంలో వ్యాధిని నియంత్రించడానికి అడ్డుకట్ట వేయడానికి ఆహార విషయాలపై తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రతి ఒక్కరు మెళుకువలను పాటించాలన్నారు. అంతేకాకుండా అందరికీ క్యాన్సర్ పరీక్షలు అవసరం క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం ఉచితంగా పరీక్షలు సందేహించకండి నిర్లక్ష్యం చేయకండి ఆలస్యం చేయకండి అని నినాదంతో ర్యాలీని నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓలు బ్రహ్మానందం ఎస్.కే జానీ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం అమలు చేయాలి

ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

విశాలాంధ్ర - కర్లపాలెం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను దిగ్విజయంగా అమలు జరపాలి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలిపారు.మండలంలోని నల్ల మోతువారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై జరిగిన గ్రామ సభలో పాల్గొని పని పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు.గ్రామ సభలో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి జాబ్ కార్డు దారుడు ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుంటే ప్రజలకు ఉపాధి దొరకటమే కాకుండా గ్రామ అభివృద్ధికి నిధులు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.గ్రామంలో జాబ్ కార్డు లేని వారికి వెంటనే ఇవ్వాలని టెక్నికల్ అసిస్టెంట్ శివయ్యకు సూచించారు. ఉపాధి హామీ పథకం కర్లపాలెం మండల సిబ్బంది ఏపిఓ,టీఏలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పి.వెంకటేశ్వరరావు,పంచాయతీ వార్డు మెంబర్ తాండ్ర పద్మావతి టెక్నికల్ అసిస్టెంట్ శివయ్య,టీడీపీ ఇన్‌ఛార్జి మునిపల్లె చిన్న,తాండ్ర శేషగిరి,డొంకిన రామారావు, బీసబతుని నాగేశ్వర రావు,డొంకిన ఆంజనేయులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని మేదరమెట్ల గ్రామానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 80 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారని కూటమి నాయకులు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఆనందం వ్యక్తం చేశారు.పంచాయతీరాజ్ ఏఈ ఎం.వి ప్రసాద్‌రావు మాట్లాడుతూ మేదరమెట్ల గ్రామపంచాయతీకి ఎన్ఆర్ఈజిఎస్ నిధులు 80 లక్షలు మంజూరు కాగా గ్రామంలో ఎనిమిది సిమెంటుతో రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ముందుగా మేదరమెట్లలోని రావినూతల రోడ్డులో గల రేగుల వారి కుంట రోడ్డుకు 15 లక్షల నిధులతో 2.70 మీటర్ల పొడవున సిమెంట్ రోడ్డుకు టీడీపీ సీనియర్ నాయకులు మన్నే రామారావు కొబ్బరికాయ కొట్టి శంకు స్థాపన చేసారు. మేదరమెట్ల పంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉప సర్పంచ్ మన్నే దుర్గారావు సర్దార్ ఖాన్ టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - రేపల్లె : పంచాయతీలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని గ్రామ టీడీపీ నాయకులు ఆరేపల్లి వీరబాబు అన్నారు. గురువారం మండలంలోని పేటేరు గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో సుమారు 800 మీటర్ల సీసీ రోడ్డు పనులను గ్రామ టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వీరబాబు మాట్లా డుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి అన్నారు. నిధులు లేక కనీస పనులు కూడా చేయలేక పంచాయతీలు కునారిల్లిపోయాయి,ఉనికే ప్రశ్నార్థకంగా మారిన పంచాయతీరాజ్ వ్యవస్థకు కూటమి ప్రభుత్వంతో మళ్లీ పూర్వ వైభవం వచ్చింది.పైగా ఐదేళ్ల వైసీపీ పాలనలో ఊసేలేకుండా పోయిన గ్రామసభల నిర్వహణకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొత్తంమీద మసకబారిన గ్రామ పంచాయతీల ప్రతిష్ఠ కూటమి ప్రభుత్వంతో తిరిగి ప్రకా శించనున్నదన్నారు.ఈ కార్యక్రమంలో ఆరేపల్లి నాగరాజు, గోలి వెంక టేశ్వరరావు,గోలి రామ శేషగిరిరావు,శాస్త్రి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : నేటి సమాజంలోని యువతీ యువకులు ఆధునిక పోకడలతో చెడు అలవాట్లకు బానిసలుగా మారి ఆరోగ్య సమస్యలను పులి తెచ్చుకుంటున్నారని గ్రామ వైద్య సిబ్బంది అన్నారు.యువతీ,యువకులు ఆహారపు అలవాట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తద్వారా క్యాన్సర్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి.వరకుమారి.ఏఎన్ఎం ప్రసన్న,ఆశావర్కర్లు చాముండేశ్వరి,మంగమ్మ హసీనా,గ్రామస్తులు పాల్గొన్నారు.

మచిలీపట్నం-బాపట్ల రైల్వే మార్గంతో అభివృద్ధి

- పిన్ని సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : మచిలీపట్నం-బాపట్ల రైల్వే లైన్ ఏర్పాట్లకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.గురువారం విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు పిన్ని సాంబశివరావు మాట్లాడుతూ మచిలీపట్నం నుంచి రేపల్లె కొత్త రైలు ట్రాక్ ఏర్పాటు చేస్తున్న రైల్వే మంత్రివర్యులకు,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు,బండారి రమేష్,ఆంజనేయ శర్మ,కే.హనొక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య ఎన్‌జి రంగా జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అన్నదాతల అభివృద్దే పరమావధిగా, రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ విద్యార్థులు తమ విద్యలో నైపుణ్యతను పెంపొందించుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి పేర్కొన్నారు. ఆచార్య ఎన్.జి రంగా 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విభాగాల శాఖాధిపతులు, ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇమామ్‌కు సత్కారం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమామ్ 1500 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు.గుంటూరులో జరిగిన సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ 1500 మీటర్ల పరుగు పోటీలలో రాష్ట్రంలో మొదటి స్థానం పొంది ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ నేషనల్ మీట్‌కు అర్హత సాధించిన విషయం పాఠకులకు విధితమే.ఈ సందర్భంగా ఇమామ్‌ను ఘనంగా ఆర్గనైజేషన్ సభ్యులు సత్కరించి త్వరలో అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో కూడా మొదటి స్థానం సాధించి బాపట్ల ప్రగతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే విధంగా కృషి చేయాలని కోరారు.

ఆహారంలో లోపాలు ఉంటే చర్యలు తప్పవు

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సీహెచ్ విజయ ప్రతాపరెడ్డి

విశాలాంధ్ర - చీరాల : పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత లేకుండా లోపాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సీహెచ్ విజయ ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం ఏపీ ఆహార కమిషన్ చైర్మన్ చీరాల పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివేది పేద విద్యార్థులకు అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి విద్యార్థికి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు అందేలా కృషి చేయాలన్నారు.ప్రతి విద్యార్థికి రోజూ,పాలు పండ్లు పంపిణీ చెయ్యాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూలో ఉందని అన్ని సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

- కేజీబీవీ తనిఖీ

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విద్యాలయంలోని వంటగదిని పరిశీలించి,మెనూ ప్రకారం వండటానికి పెట్టిన దొండకాయలు,క్యాబేజీ,కూరగాయలు చెడిపోయి ఉండటం చూసి విద్యాలయం ఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకు 25 లీటర్లు రావలసిన పాలు 20 లీటర్లు వస్తున్నాయని,ప్రతి ఆదివారం 24 కేజీలు రావలసిన కోడి మాంసం 20 కేజీలు వస్తుందని తెలుసుకొని విద్యాలయం ఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తుపై అధికారులకు నివేదికలు అందిస్తామని మెమో జారీ చేస్తామన్నారు.

- ఏపీ మోడల్ స్కూల్ మేనేజింగ్ కమిటీ చైర్మన్ దగ్గుబాటి రాంబాబు ఫిర్యాదు

చీరాల ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ తీరు వివాదాస్పదంగా ఉందని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులు అందడంలేదని ఏపీ మోడల్ స్కూల్ మేనేజింగ్ కమిటీ చైర్మన్ దగ్గుబాటి రాంబాబు విజయప్రతాపరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎవరైనా విద్యార్దులు ప్రశ్నిస్తే వేధింపులకు గురి చేస్తున్నారని మీ స్థాయి అధికారులైన చిత్తశుద్ధితో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏపీ మోడల్ స్కూల్ సమస్యలు పరిష్కరించాలని దగ్గుబాటి రాంబాబు కోరారు.ఈ విషయమై విజయ ప్రతాప రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 14రాష్ట్ర స్థాయిలో మీటింగ్ జరుగుతుందని చీరాల ఏపీ మోడల్ స్కూల్ విషయం అక్కడ చర్చకు పెడతామని ఇక్కడ అలసత్వం వహిస్తున్న అధికారులకు మెమో జారీ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- బీవీబీఎన్ పాఠశాల జంద్రాపేట తనిఖీ

తనిఖీ సమయంలో కందిపప్పు తక్కువగా వేసి నీళ్లచారుల ఉన్న పప్పును ఎక్కువ మంది విద్యార్థులకు పెడుతున్న విషయం గమనించి కంది పప్పు తగినంత లేకపోవడంతో పాఠశాలకు మెమో జారీ చేస్తున్నామని చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిబద్ధతకు మారుపేరు డిఆర్ఓ సీహెచ్ సత్తిబాబు

విశాలాంధ్ర - బాపట్ల : నిబద్ధతకు మారుపేరుగా డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బదిలీపై వెళ్తున్న డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబుకు వీడ్కోల సభ స్థానిక కలెక్టరేట్‌లో గురువారం జరిగింది. పుష్ప కిరీటం, దుశాలువలు కప్పి పుష్పమాలలతో సత్తిబాబును ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు అధికారులు, ఉద్యోగులు ఆయనకు బహుమతులు, జ్ఞాపికలు అందించారు. జిల్లాలో వనరులు తక్కువగా ఉన్నప్పటికీ సమర్థంగా పనిచేశారని జిల్లా కలెక్టర్ చెప్పారు. మంచి మనిషిగా చిరునవ్వుతో విధులు నిర్వహించే అధికారిగా సత్తిబాబు ప్రజల మన్ననలను పొందారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.జిల్లాలో పనిచేసిన కాలం నా జీవితంలో గొప్ప తీపి గుర్తుగా నిలిచిపోతుందని బదిలీపై వెళ్తున్న డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ, కృష్ణా నది వరద విపత్తులో సమర్థంగా విధుల నిర్వహణకు కలెక్టర్లు, జేసీలు, ఇతర శాఖల జిల్లా అధికారుల సహకారం ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి మాల ధరించిన వారికి సద్ది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మాల ధరించిన స్వాములకు నేటి నుండి 41 రోజులపాటు సద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు కందుల వెంకటేశ్వర రావు తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దాతల సహాయ సహకారాలతో స్థానిక రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నారు. మాలధారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

14 నుంచి ఎన్సీడీసీ ఇంటింటా సర్వే

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజల ఆరోగ్యంపై ఈనెల 14 నుంచి ఎన్సీడీసీ ఇంటింటా సర్వే చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై డివిజన్ మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. 50 ప్రశ్నావళితో సర్వే జరుగుతుందని ప్రజలు సహకరించాలన్నారు. ఉపాధి హామీ పనులలో అర్హులైన పేదలందరికీ ఉపాధి చూపాలని తెలిపారు. 2.64లక్షల మందికి జాబ్ కార్డులు ఇచ్చినప్పటికీ వారందరికీ పూర్తి స్థాయిలో ఉపాధి చూపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పాల్గొన్నారు.

11న కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల : ఇసుకను ఉచితంగా ఇవ్వాలని కోరుతూ ఈ నెల 11న జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గురువారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో ధర్నా కరపత్రాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక పాలసీని మారుస్తామని, అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని, సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి భవన నిర్మాణ కార్మికుల ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినా ఇచ్చిన హామీలన్నీ మరచిపోయారన్నారు. కొత్త ఇసుక పాలసీని తెచ్చినా ప్రజలకు ఇసుక ఉచితంగా రావడం లేదన్నారు. రాష్ట్రంలో 110 ఇసుక ర్యాంపులు ఉంటే 76 ర్యాంపులు మాత్రమే ఓపెన్ చేశారన్నారు. మిగతా 34 రీచ్‌ల్లో ఇసుక స్టాక్ లేక వెలవెల పోతున్నాయన్నారు. నిన్న మొన్నటి వరకు ఇసుకపైన జీఎస్టీ పన్ను, సీనరేజ్, ఇతర ఫీజు వసూలు చేశారు. ఇప్పుడేమో అన్ని రద్దు చేసామంటే ఎలా నమ్మాలన్నారు.

తక్షణమే జీవో 66 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 11న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు ఎలక్ట్రికల్ యూనియన్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ పెయింటర్ వర్కర్స్ యూనియన్ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ తాపీ వర్కర్స్ యూనియన్ పాల్గొన్నట్లు శామ్యూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షులు సన్నమూరి శ్రీనివాసరావు, కార్యదర్శి అశోక్, ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షులు శేషాచార్యులు కార్యదర్శి శివప్రసాద్, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొత్ర శ్రీనివాసరావు, కార్యదర్శి కే వెంకట్రావు, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దేవి రెడ్డి సుబ్బారావు, కార్యదర్శి మల్లి కార్జునరావు, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CHIMAKURTHY MUNICIPALITY

E-Procurement tender notice No. 02/2024-25/CMC, 19/2023-24/CMK, dt. 07.11.2024.

Sl No.	Grant	Name of the Work	Est Cost in Rs. in lakhs
1	3	4	5
1.	BPS-2019 & LRS-2020	Chimakurthy Municipality -BPS -2019 & LRS - 2020, Removal of wet silt and Sludge from Sullage Drains with aid of Baskets and Vessels in 1 to 20 Wards of Chimakurthy Municipality (2nd Call).	22.61
2.	15th FC 2021-2022	Chimakurthy Municipality -15th FC RADP- (1st & 2nd Installments) Un-Tied Grant 2021-22, Construction of Compound wall to New Municipal Office Building Open site in ward no.11 in Chimkaurthy Municipality. (6th call)	13.05
		Total	35.66

Bid Document Download start Date : 08.11.2024 at 10.00 AM
Bid Document Download end Date : 14.11.2024 at 04.00 PM
Last Date & Time for Receipt of Bids : 14.11.2024 at 04.30 PM
Price Bid Opening Date : 14.11.2024 at 04.35PM

Further Details can be seen at 'e' procurment Market place in www.eprocurement.ap.gov.in officer inviting bids Commissioner, Chimakurthy Municipality,Chimakurthy,Andhra pradesh
Ph.8008559286

Commissioner
Chimakurthy Municipality

ఘనంగా శిశువు సంరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర-కనిగిరి : శిశు సంరక్షణ దినోత్సవంను పురస్కరించుకొని గురువారం వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ వైద్యశాల నందు "నవజాత శిశువును రక్షించుకుందాం భవిష్యత్తును కాపాడుకుందాం" అనే నినాదంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ నూతన శిశువును ఈ ప్రపంచంలోకి ఆహ్వానించటం ఒక అపూర్వమైన మధురానుభవమని అన్నారు.ఆరోగ్యంగా ఉన్న తల్లి సంరక్షణలో పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని శిశు రక్షణలో మాతృ సంరక్షణ ఒక భాగమని తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వైద్యశాల సూపరెంట్ డాక్టర్ సుబ్బయ్య మాట్లాడుతూ శిశువుల సంరక్షణ తల్లిదండ్రుల బాధ్యత అని వారు భవిష్యత్ లో ఆరోగ్యాంగా ఉండాలంటే షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించాలని తగిన పోషకాహారం అందించాలని కనీసం ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలని మంచి వాతావరణంలో పిల్లలను పెంచాలని అవగాహన కలిగించారు.ఆరోగ్యం ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతపై ఆధారపడి వుంటుందని మనం తినే

ఆహారం, తాగేనీరు, పీల్చే గాలి కూడా ప్రభావితం చేస్తాయని రోగ కారణాలు,రోగ నివారణ, టీకాలు తదితర విషయాలపై తల్లులకు అవగాహన ఉంటే బిడ్డలను సురక్షితంగా రక్షించుకోవచ్చుని తెలిపారు. కనిగిరి మండల విద్యాధికారి నారాయణ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు హాస్పిటల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర - మార్కాపురం : క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా నలభై సంవత్సరాల వయసు దాటిన వివాహిత మహిళలు ఎప్పటికప్పుడు వైద్యుల సూచనల మేరకు పరీక్షలుచేయించు కోవాలని మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అశోక్ రెడ్డి అన్నారు.జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా మార్కాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు,మహిళా సిబ్బందితో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధిపట్ల భయపడవలసిన అవసరం ప్రస్తుతం లేదని,వ్యాధి సోకిన తర్వాత చికిత్స కంటే ముందు జాగ్రత్త చర్యలు మంచిదన్నారు.కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు కే.సుబ్రహ్మణ్యం,డాక్టర్ భానుచందర్ నాయుడు,రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.కోటేశ్వరరావు,ఎం.సాంబశివరావు స్థానిక మహిళలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మండలం గుంటూరు రోడ్డులోని కొండబోట్లవారిపాలెం వెళ్ళు రహదారి ఆనుకొని ఉన్న యానాది కాలనీకి చెందిన వెంకటరత్నం రోడ్డు ప్రమాదానికి గురై మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు బాధితుడికి ఆర్థిక సహాయం అందించారు. బాధితుడు గుంటూరు వెళ్లి మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించామని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షులు బండ్రెడ్డి గోపి,జోగి సువర్ణరాజు,బండి శ్రీనివాసరావు,అశోక్ కుమార్,మద్దిబోయిన గోపి,విన్నకోట శ్రీనివాసరావు,పవన్, యలవల శ్రీనివాసరావు, దండమూడి దాసు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప శరణు ఘోషతో హరి హర క్షేత్రం

విశాలాంధ్ర-చీమకుర్తి : హరిహరసుత అయ్యప్ప స్వామి కలశ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం చీమకుర్తి హరిహర క్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు పాండురంగారావు క్షేత్రంలో వేంచేసినటువంటి సకల దేవతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి సుగంధ పంచామృత పరిమళ పుష్పాలతో స్వామి వారి పంచామృత అభిషేకాలను పూర్తి చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిద్దా బాలాజీ,ఎం.శివరాం ఏ.గిరిబాబు రాయపూడి లక్ష్మీనారాయణ గ్రానైట్ వ్యాపారం చెందిన ప్రముఖులు అయ్యప్ప స్వామి వారి కార్యక్రమంలో పాల్గొన్నారు. చలువాది బదరీ నారాయణ సూకల సుబ్రహ్మణ్యం, బొమ్మిశెట్టి కిరణ్, గంది శ్రీహరి, హనుమంతరావు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు పనులను ఎమ్మెల్యే ఉగ్ర పరిశీలన

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో నూతనంగా చేపట్టిన బైపాస్ రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఉగ్ర వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

విశాలాంధ్ర-దొనకొండ: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలంటూ ఎంఈఓ-2 షేక్.అమీర్ బాషా తెలిపారు. మండలంలోని తెల్లబాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను ఎంఈఓ గురువారం పరిశీలించారు. వంట గది పరిసరాలు, పాత్రలు పరిశుభ్రంగా ఉండాలని, నాణ్యమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని, నాణ్యత లోపించినా, అరకొరగా ఆహారం అందించినా చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించి, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, విద్యార్థులు బాగా చదువుకోవాలంటూ అమీర్ బాషా సూచించారు.

భవాని అమ్మవారి కలశ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలో గంగా పార్వతీ సమేత సాక్షి లింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి కలశ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం నుండి చీమకుర్తి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో గల వేణుగోపాలస్వామి వారి దేవస్థానం నుండి గంగా పర్వత వర్ధిని సమేత సాక్షి లింగేశ్వర స్వామి దేవస్థానం వరకు ప్రతిష్ఠ ఊరేగింపు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నామని ఆలయ భక్త బృందం తెలియజేశారు.

సీసీరోడ్డుకు అభ్యంతరాలు తహసీల్దార్ పరిశీలన

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని బాలసుబ్బయ్య నగర్ 3 వ లైన్ సిమెంట్ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి. రోడ్డు నిర్మాణమునకు ఒక వ్యక్తి అభ్యంతరాలు తెలపడంతో గురువారం క్షేత్రస్థాయిలో తహసిల్దార్ బి.వి.రమణారావు పరిశీలించి స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సర్వే నిర్వహించి రోడ్డు ఉన్నంతవరకు హద్దులు నిర్ణయించాలని సర్వేర్‌ను తహసిల్దార్ రమణారావు ఆదేశించారు.

ఆటో నుంచి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని మొహిద్దీన్ పురం నాగులారం దారి మధ్యలో ఆటోలో పక్కన కూర్చొని ప్రయాణిస్తున్న వ్యక్తి నిద్ర మత్తులో ఆటో నుండి జారి కింద పడడంతో తలకు బలమైన గాయం తగలడంతో వైద్యం కోసం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం ఒంగోలు తరలించారు అక్కడచికిత్స పొందుతూ మృతి చెందాడు మృతి చెందిన వ్యక్తి అర్ధవీడు పంచాయతీలోని నారాయణ పల్లెకు చెందిన రామకృష్ణారెడ్డి (47)గా గుర్తించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వలంటరీ టీచర్లకు శిక్షణ

విశాలాంధ్ర-రాచర్ల : స్వయం సహాయక సంఘాల్లో మహిళను అక్షరాశ్యులు తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని ఎంఈఓలు వారణాసి గిరిధర శర్మ, శివకోటేశ్వరరావు అన్నారు. వివోలు, వలంటరీ టీచర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం రాచర్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏపిఎం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఎం ఇ ఓ లు అడల్ట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ చౌడ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంత కుమారి, ఏపీఎం ఎంస్ ఓబీ సీసీస్ మరియు స్వచ్ఛంద వలంటీర్లు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : గొట్లగట్టువైద్యాధికారి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నారి కట్ల, పెదారికట్ల, పాతపాడు, సిద్ధవరం, చినమనగుండం, నాగంపల్లి, సచివాలయ పరిధిలో గురువారం వైద్య సిబ్బంది ఆరోగ్య ఆశా కార్యకర్తలు అవగాహన ర్యాలీలు నిర్వహించారు .ఈ సందర్భంగా వైద్యాధికారి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీ నుంచి ఆరోగ్య ఆశా కార్యకర్తలు ఇంటింటిని దర్శించి 18 ఏళ్ల పైబడిన వారందరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి లక్షణాలున్నట్లయితే గుర్తించి డాక్టర్ వద్దకు పంపించడం జరుగుతుందన్నారు. డాక్టర్ పరీక్షించిన అనంతరం అవసరమైతే

క్యాన్సర్ కేంద్రానికి సిఫార్సు చేయడం జరుగుతుందని, పేర్కొన్నారు. మా సిబ్బందికి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ పిసి నారాయణరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ జె వెంకటేశ్వర్లు ఆరోగ్య కార్యకర్తలు డి సుజాత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తెల్లరాయి క్వారీని అధికారులు పరిశీలన

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలంలోని పడమట వీరాయపాలెం గ్రామ సర్వేనెంబర్ 8లో పలుకు రాయి అక్రమాలకు తెర లేపారు. ఈ నెంబర్లో ఆక్రమిత భూమి యజమానులపై చర్యలు తీసుకోక ముందే అదే సర్వే నెంబర్ భూమిలో పలుకు రాయి భూమి నుండి వెలికి తీసి పనిలో గత రెండు రోజుల నుండి అక్రమార్కులు మధ్యాహ్న సమయంలో ప్రొక్లయిన్ సహాయముతో పలుకు రాయిని భూమి నుండి వెలికి తీశారు. పెద్ద సైజు రాళ్ళను ముక్కలు చేసి తరలించేందుకు అక్రమార్కులు సిద్ధపడుతున్నారు. అంతేకాక ఈ సర్వే నెంబర్ల పడమర ఉత్తర గుట్టల నుంచి కూడా ఈ తెల్ల రాయిని అక్రమంగా తరలించేందుకు మైనింగ్ మాఫియా సిద్ధపడ్డారు. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు రెవిన్యూ అధికారులు అప్రమత్తమై అనుమతులు లేకుండా తెల్ల రాయిని తీస్తున్న అక్రమార్కులనును వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వైట్ రాయి పరిశీలన నిమిత్తం ఒంగోలు నుండి అసిస్టెంట్ జియాలజిస్ట్ పోలిరెడ్డి టెక్నికల్ రాజు గురువారం సర్వేనెంబర్ 8 భూముల వద్దకు వచ్చి ఎలికి తీసిన వైట్ రాయిని పరిశీలించారు. వెలికి తీసిన రాయిని బహిరంగంగా వేలం వేసి అమ్మడం జరుగుతుంది అన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై విజయం సాధిద్దాం

విశాలాంధ్ర-పిసిపల్లి : క్యాన్సర్ వ్యాధిపై సమిష్టిగా పోరాడి విజయం సాధిద్దామని ఎమ్ ఎల్ హెచ్ పి సౌజన్య పెద అలవలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం అన్నారు. అందరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహిద్దాం క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుంచి రక్ష అనే నినాదాలతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మీ ఇంటి వద్దనే 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని

నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఈ పరీక్షలకు సిద్ధం కావాలని తెలియజేశారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సౌజన్య ప్రధాన ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం ఆశా కార్యకర్తలు మాలకొండమ్మ విజయలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పశుగణనకు సమగ్ర సమాచారం అందించండి

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు గణనకు గ్రామాలలో రైతులు సమగ్ర సమాచారం అందించాలని పశుసంవర్ధక శాఖ అధికారిని భవాని కోరారు.మండలంలోని విజనంపాడు గ్రామంలో 21వ పశుగణన కార్యక్రమంలో భాగంగా పశువులకు సంబంధించిన వివరాలను ఇంటింటి సర్వే ద్వారా చేపడుతున్నట్లు ఆమె తెలిపారు.రైతులు పథకాల రూపకల్పనకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జ్యోతి, ఉపసర్పంచ్ సాధినేని రంగారావు,వి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్ సీహెచ్ పద్మావతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల వారికి సక్రమంగా అందాలు అంటే ప్రతి ఒక్కరూ ఆధార్ రేషన్ కార్డులను పథకానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఉండాలని తహసీల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు.గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ ఫర్ ఎస్టీ ఆధార్ క్యాంపులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె పలువురు ఎస్టీలకు మంజూరైన ఆధార్ కార్డులను జనన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ప్రతి ఒక్క ఎస్టీ వ్యక్తిగత ఆధార్ కార్డును కలిగి ఉండే విధంగా ఆధార్ క్యాంపు నిర్వహిస్తుందని ఈ అవకాశాన్ని ఎస్టీలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ దేవరకొండ వాణి,కార్యదర్శి విజయబాబు,ఆర్ఐ మౌనిక,వీఆర్వో నాగరాజు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జేసిఎన్ఎం సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలో భాగంగా గురువారం బాపట్లలోని డంపింగ్ యార్డు, తుపాన్ బిల్డింగ్,రాజీవ్ గాంధీ కాలనీల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాల వారికీ జేసిఎన్ఎం అధ్యక్షులు కన్నెగంటి జాన్ వెస్లీ భోజనం పాకెట్స్ పంపిణీ చేశారు.బలహీన వర్గాల పేద ప్రజలు,ఆదివాసి కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడంలో జేసిఎన్ఎం ముందు ఉంటుందన్నారు. అనాథలు,పేదలు,నిరుపేదలు, అందరికీ భోజనం ప్యాకెట్స్ జేసిఎన్ఎం సర్వీస్ సొసైటీ సభ్యుల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కే.సుజాత,జి.జైపాల్,పాస్టర్ విజయరాజు పాల్గొన్నారు.

గురుకులం క్రీడాకారులకు శ్రీకాంత్ కోండ్రు చేయూత

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 14 నుంచి గుంటూరు జిల్లా ఉప్పలపాడులో జరగనున్న సాంఘిక సంక్షేమ పాఠశాలల జోనల్ స్పోర్ట్స్ మీట్‌కు బాపట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థినీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో జరగనున్న వివిధ క్రీడా పోటీలకు బాపట్ల గురుకులం నుంచి 40 మంది విద్యార్థినీలు పాల్గొంటున్నారు.ఈ నేపథ్యంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దాతృత్వాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ప్రధాన అనుచరుడు కోండ్రు శ్రీకాంత్ విద్యార్థినీల క్రీడా దుస్తులకు సరిపడ నగదును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కోండ్రు మాట్లాడుతూ గురుకులం విద్యార్థినీలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉజ్వల భవిష్యత్తుకు చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రీడా దుస్తులకు సహకారం కావాలని అడిగిన వెంటనే చేయూతనిచ్చిన కోండ్రు శ్రీకాంత్‌కు గురుకులం అధ్యాపక సిబ్బంది విద్యార్థినీలు కృతజ్ఞతలు తెలిపారు.

న్యూజిలాండ్ ప్రధానిని కలిసిన ఏలూరి,నరేంద్రవర్మ

- సీఎం చంద్రబాబు విజనరీ లీడర్‌ని ప్రధాని క్రిస్టోఫర్ కితాబు
- చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి
- న్యూజిలాండ్ ప్రధానిని రాష్ట్ర పర్యటన రావాలని ఆహ్వానించిన ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర - యద్దనపూడి : న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో టీడీపీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు,వేగేశన నరేంద్ర వర్మలు భేటీ అయ్యారు.మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్,న్యూజిలాండ్ ఎన్నారై టీడీపీ ఆహ్వానం మేరకు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన గురువారం న్యూజిలాండ్ ప్రధానమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధానితో ఎమ్మెల్యేలు ముచ్చటించారు. ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కీలక అంశాలను ప్రధా నమంత్రికి వివరించారు.దీంతో ఆయన సీఎం చంద్రబాబు మంచి విజనరీ లీడర్ అని కితాబి చ్చారు.చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని వ్యాఖ్యా నించారు.చంద్రబాబు సారథ్యంలో నెలకొల్పిన కియా మోటార్స్ కార్లు ఆంధ్రప్రదేశ్ నుంచి న్యూజిలాండ్‌కు వస్తున్నాయని ఎమ్మెల్యేలు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు సీఎం చంద్రబాబు నూతన సంస్కరణలు,యువతకు ఉద్యోగ ఉపాధి అవ కాశాలు చేపడుతున్నారని చెప్పారు.దీనికి తోడు పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపేట వేస్తున్నట్లు ఎమ్మెల్యేలు వివరించారు.చంద్రబాబు అపార అనుభవం,ముందుచూపు రాష్ట్రానికి ఓ వరం అని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రావాలని ఆహ్వానించారు.ఈ మేరకు ఆయన మార్చిలో అమరావతి పర్యటనకు వస్తానని ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి మీ వంతుగా కృషి తోడ్పాటు అవసరమని,పెట్టుబడులతో వచ్చేవారికి చంద్రబాబు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నట్లు వివరించారు.న్యూజిలాండ్ నుంచి ఏపీకి భారీ పరిశ్రమలను నెలకొల్పేందుకు ప్రధానమంత్రిని ఎమ్మెల్యేలు ఆహ్వానించారు.ఎమ్మెల్యేల పర్యటన మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్,న్యూజిలాండ్ ఎన్నారై టీడీపీ ఆహ్వానం మేరకు ఇక్కడ పర్యటనకు వచ్చామని ఎమ్మెల్యేలు వివరించారు. తొలిత ఎమ్మెల్యేలు ప్రధానమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలతో పాటు న్యూజిలాండ్ నేషనల్ పార్టీ ప్రతినిధులు శివ కిలారి,బాల వేణుగోపాల్ వీరం,టీడీపీ న్యూజిలాండ్ కో-ఆర్డినేటర్ జితేందర్ నిమ్మగడ్డ, మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ నేతలు మద్దుకూరి దిలీప్,అశోక్ గోరంట్ల,న్యూజిలాండ్ ఎన్నారై టీడీపీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లు మార్చుకుంటేనే ఆరోగ్యం

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : క్యాన్సర్ వ్యాధి భారీన పడకుండా ప్రజలు తమ ఆహార అలవాట్లు మార్చుకుని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో భాగంగా పట్టణం మున్సిపల్ హై స్కూల్ వద్ద నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ గురువారం జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు.ఆరోగ్యకరమైన జీవితం,మెరుగైన జీవనంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ప్రభుత్వం సంకల్పించిందని జిల్లా కలెక్టర్ చెప్పారు.ఇందుకోసం రాష్ట్రం, జిల్లాలోని అన్ని గ్రామాల్లో సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ప్రజల జీవనం ద్వారా బీపీ,మధుమేహం,గుండె జబ్బులు, క్యాన్సర్ తదితరమైన జబ్బులు అధికంగా నమోదు అవుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేసిన తదుపరి వారి ప్రొఫైల్ ని రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్ చేయనుందన్నారు. వంశపారంపర్యంగా సంక్రమించే వ్యాధులు నివారించడం, తమ అలవాట్ల ద్వారా ప్రజలకువచ్చే వ్యాధులను అరికట్ట డానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు.క్యాన్సర్ వంటి జబ్బుల నుంచి ప్రజలను కాపాడటానికి చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రతి ఒక్కరికి ప్రతిరోజు శారీరక శ్రమ క్రమం తప్పకుండా చూసుకోవాలన్నారు.ఇంటింటా సర్వే ద్వారా ప్రజలకు వైద్య సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు. వ్యాధులతో బాధపడుతున్న వారందరినీ గుర్తించే సర్వే ప్రక్రియపై సర్వే బృందానికి, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రజలలో మార్పు వస్తే ఇలాంటి రోగాలు గుర్తించి అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, డిసిహెచ్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శేషుబాబు,ఆర్డిఓ పి.గ్లోరియా పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తుల వాడకంతో ప్రమాదం

విశాలాంధ్ర - బల్లికురవ : నేడు సమాజంలో ఎంతోమంది ధూమపానం, మద్యపానం,ఖైనీ,గుట్కా లాంటి పలు చెడు అలవాట్లకు బానిసలై క్యాన్సర్ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారని తద్వారా అనే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మండల వైద్యాధికారి డాక్టర్ రామీజు అహ్మద్ అన్నారు. గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బల్లికురవ తహసీల్దార్ కార్యాలయం వరకు క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎన్‌సిడిసిడి 3.0లో భాగంగా ఈనెల 14 నుంచి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించేందుకు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తారన్నారు. 18 సంవత్సరాల వయసు దాటిన ప్రతి ఒక్కరూ ఈ స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకొని క్యాన్సర్ నుండి రక్షణ పొందాలన్నారు.నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌ల ముందస్తు లక్షణాలను స్క్రీనింగ్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు.నేడు దేశంలో ఎంతోమంది క్యాన్సర్ పై అవగాహన లోపంతో పరీక్షలు చేయించుకోక క్యాన్సర్ బారినపడి ప్రాణాలు వదిలేస్తున్నారన్నారు. ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని లక్ష్యంతో నవంబర్ 7వ తేదీన జాతీయ క్యాన్సర్ అవగాహన దినం నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించారు అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజ,బల్లికురవ,చెన్నుపల్లి, నక్కబొక్కలపాడు,గుంటుపల్లి ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.